

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 13 జులై 2025




## శ్రీనివాసుని సన్నిధిలో దేవదాయశాఖ మంత్రి ఆనం

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శ్రీవారిని దర్శించుకున్న ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి

మిగతా 2లో








## కెవిబిపురంకు శాశ్వత డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించండి

డిజిటల్ అసిస్టెంట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజానీకం

**కెవిబిపురం మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబి పురంలోని గ్రామ సచివాలయానికి డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడం వలన కెవిబిపురం గ్రామపంచాయతీ ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ప్రభుత్వానికి సంబంధించి ఏ సేవలైనా లేదా ఆధార్ కార్డ్, రేషన్‌కార్డ్, రెవెన్యూకు సంబంధించిన ప్రతి సమస్యను ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించుకోవాలి అంటే డిజిటల్ అసిస్టెంట్

మిగతా 2లో

## అధిక వడ్డీ ఆశ చూపి వృద్ధులను మోసం చేసిన మహిళ

రూ. 30 లక్షలు అప్పుగా తీసుకుని. 15 మంది వృద్ధులను మోసం చేసిన మహిళ

డబ్బులు చెల్లించమన్నందుకు తనను వేధిస్తున్నారంటూ తప్పుడు కేసులు

లబోదిబోమంటున్న 5 మంది వృద్ధులు

దిక్కున్న చోట చెప్పుకోమంటూ బుకాయింపు

- ఆర్ సి పురం పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత వృద్ధులు

2 లో











అత్యాధునిక వైద్యానికి చిరునామా ఎంజీఎం హాస్పిటల్స్..

ఎనిమిది సంవత్సరాలుగా ప్రజలకు నిర్విరామంగా వైద్య సేవలు

కరోనా కష్టకాలంలో అమ్మలా ఆదుకున్న ఎంజీఎం అనుకూలమైన ఫీజులతో వైద్య సేవలు



## కేవిబిపురంకు శాశ్వత డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించండి

### మొదటిపేజీ తరువాయి

ఎంతో అవసరమైంది. అలాంటిది సంవత్సరాలుగా మండల కేంద్రంలోని కేవిబిపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. పలుమార్లు జిల్లా యంత్రాంగానికి తెలియజేసిన కూడా స్పందించకపోవడం గమనార్హం. మండలంలో 19 సచివాల యాలు ఉన్నాయి. మండలంలో అయిదారు సచివాలయం తప్ప మిగిలిన సచివాలకి డిజిటల్ అసిస్టెంట్ల మరియు పంచాయతీ కార్యదర్శి సేవలను ఇన్‌ఛార్జీలతో కొనసాగించడం వలన ఇంచార్జ్ డిజిటల్ అసిస్టెంట్ పని భారం ఎక్కువ అవ్వడం వలన ఇక్కట్లు పడుతున్నారు. పంచాయతీలోని ప్రజలు ఇదేమిటి అని ప్రశ్నిస్తే అధికారులు పట్టించుకోవడం లేదు అని వాపోయారు. అడిగితే ఇంచార్జ్ డిజిటల్ అసిస్టెంట్ నియమించినప్పటికీ మండల కేంద్రంలో ఉంటే అతనిని అధికారులు వాడుకుంటున్నారని వాళ్లు అక్కడికి రెగ్యులర్గా రావడానికి ఎవరు కూడా సముకత వ్యక్తపరచడం లేదని రెగ్యులర్ పోస్ట్ అపాయింట్ చేస్తే తప్ప సమస్యల పరిష్కారం కావని చెప్తున్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాలు డిజిటల్ అసిస్టెంట్ వల్లే దరఖాస్తులు అవుతాయని డిజిటల్ అసిస్టెంట్ లేకపోతే ఎటువంటి పనులు జరగవని ప్రజలు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, అధికారులు స్పందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సచివాలయ ఉద్యోగాల బదిలీల్లో కనీసం మండల కెవిబిపురం హెడ్ క్వార్టర్‌లో శాశ్వత డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వవలసిందిగా కేవీబి పురం గ్రామ ప్రజలు కోరడం జరిగింది.

## శ్రీనివాసుని సన్నిధిలో దేవదాయశాఖ మంత్రి ఆనం

### మొదటిపేజీ తరువాయి

పట్టువస్త్రంతో సత్కరించారు.అనంతరం ఆలయం వెలుపల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ టీటీడీ, దేవాదాయ శాఖకు సంబంధించిన అనేక విషయాలను చర్చించనున్నాం. టీటీడీ, దేవాదాయ శాఖ మధ్య తొలి సమావేశం నిర్వహిస్తునం.అనేక శాఖల్లో ఉండే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. పదవి విరమణ పొందిన ఉద్యోగులు, అర్చకులు, రవాణా విభాగం వరకు టీటీడీలో అనేక సమస్యలు ఉన్నాయి. ఉద్యోగులకు న్యాయం చేరుకునేలా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.తిరుమలలో నుంచే ప్రక్షాళన చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు .భక్తులకు ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తున్నాం.161 ప్రధాన ఆలయాల్లో ప్రసాదాల క్వాలిటీ, దర్శనాల విధివిధానాలను మెరుగుపరిచాం.ఆలయ ప్రాంగణాలలో దైవం స్మరణ మినహా మరే కార్యక్రమం నిర్వహించరాదని సీఎం ఆదేశించారు. దేవాదాయ శాఖ నుంచి కామన్ గుడ్ ఫండ్ నుంచి 200 ఆలయాలకు పునఃనిర్మాణం కు ఆదేశాలు. దుపదీప నైవేద్యాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## అధిక వడ్డీ ఆశ చూపి వృద్ధులను మోసం చేసిన మహిళ

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** కూలి నాలి,కాయ కష్టం చేసి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ డబులు పోగు చేసుకున్న 15 మంది వృద్ధుల నుంచి వడ్డీకి అప్పుగారూ. 35 లక్షలు తీసుకున్న మహిళ అప్పు ఇవ్వలేనని చేతులెత్తేసి మోసం చేయడంతో వృద్ధులు లబోదిబోమంటూ, బోరుమని వినిపించి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గంగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కె వెంకట ముని భార్య కె.లక్ష్మి గ్రామంలోని వృద్ధులను ఎంచు కొని వారు పోగు చేసి పెట్టుకుని ఉన్న డబ్బులను అధిక వడ్డీ ఇస్తానని నమ్మబలికి 15 మంది వృద్ధుల నుండి రూ. 35 లక్షల రూపాయలను అప్పుగా తీసుకుంది. మొదట ఇద్దరు ముగ్గురు వృద్ధుల నుండి అప్పు తీసుకొని వారికి వడ్డీలు సక్రంగా చెల్లిస్తూ నమ్మించిం ది. దీంతో మరి కొంతమంది వృద్ధులు కూడా కె. లక్ష్మికి అప్పుగా ఇచ్చారు. రాను రాను అప్పు ఇచ్చిన వారు ఎక్కువమంది కావడం, అప్పు మొత్తం కూడా పెరగ డంతో వడ్డీలు చెల్లించలేక లక్ష్మి ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి భార్య దేశమ్మ దగ్గర మా బంధువుల ఇంటి వద్దకు వెళ్లి రావాలని బంగారు నక్కలీసు, బంగారు గాజులు తీసుకుంది. ఆ బంగారును ఇవ్వమని అడగగా రామ చంద్రాపురం సప్తగిరి గ్రామీణ బ్యాంకులో కుదవ పెట్టా నని, త్వరలో డబ్బులు కట్టి విసిపెట్టి ఇప్పిస్తానని చెప్పిం ది. రెండేళ్లు అవుతున్న బంగారు నగలు విసిపెట్టి ఇవ్వలేదు.... అప్పుగా తీసుకున్న డబ్బులు, వడ్డీలు చెల్లించకపోవడంతో సుబ్రహ్మణ్య రెడ్డి ఆమెను గట్టిగా నెల క్రితం నిలదీయడంతో నన్ను అప్పు చెల్లించమని వేధిస్తున్నారని ఆర్‌సి పురం పోలీసులకు లక్ష్మి సుబ్రమణ్యం రెడ్డి పై ఫిర్యాదు చేసింది. దీంతో అప్పులు ఇచ్చిన మిగిలిన వృద్ధులు కూడా మా డబ్బులు మాకు ఇవ్వు అని గట్టిగా ఒత్తిడి చేయడంతో నేను మీ దగ్గర అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వలేను, మీకు దిక్కున చోట చెప్పుకోండంటూ ఎదురు తిరగడంతో గ్రామానికి చెందిన ఆ 15 మంది వృద్ధులు కష్టపడి సంపాదించిన డబ్బులు, వృద్ధాప్యంలో ప్రభుత్వం ఇచ్చిన వృద్ధాప్య పింఛను డబ్బులు పోగు చేసుకుంటే... వడ్డీ ఇస్తానని నమ్మించి అప్పు తీసుకుని లక్ష్మి మోసం చేసిందని ఆవేదనతో.. తిండి తిప్పలు తినకుండా బోరుమని చేర్చు కుంటున్నారు. ఆ 15 మంది వృద్ధులు శనివారం ఎస్పై రవీంద్ర నాథ్ కు తమ వద్దనున్న ఆధారాలతో ఫిర్యాదు చేసి, మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయండి సార్ అంటూ వేడుకున్నారు . దీంతో ఆర్‌సిపురం పోలీసులు లక్ష్మీని పోలీస్ స్టేషన్కు పిలిపించి వృద్ధులు దగ్గర తీసుకున్న డబ్బులు ఎప్పుడు ఇస్తావు అని అడగగా నేను ఇవ్వలేను నావల్ల కాదు.. నన్ను వేధిస్తే ఆత్మహత్య చేసుకుంటానని వృద్ధుల ముందే పోలీసులను బెదిరించింది. దీంతో పోలీసులు ఏమి చేయలేక వృద్ధులకు నచ్చ చెప్పారు. వృద్ధులు పోలీస్ స్టేషన్ నుండి వేడ్చుకుంటూ ఇంటిదారి పట్టారు. వృద్ధుల నుండి అప్పు తీసుకున్న లక్ష్మి పుత్తూరు కోర్టులో ఐపి దాఖలు చేసినట్లు సమాచారం.

## శ్రీనివాసులు హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్














**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తమిళనాడు రాష్ట్రం గురువారం 08.07.2025 తేదీ మధ్యాహ్నం 1 గంటలకు, నేను, సి-3 ఏలకిణరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆర్. సెంథిల్, స్టేషన్ డ్యూటీలో ఉండగా వేలా, 40 సంవత్సరాలు వయస్సు, తండ్రి పేరు రఘుపతి, ఒక ఫిర్యాదును సమర్పించడానికి స్టేషన్‌కు వచ్చారు. ఆ ఫిర్యాదు ఆధారంగా రిజిస్టర్ చేయబడిన మొదటి సమాచార నివేదిక ఎఫ్ఐఆర్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి .పంపినవారు: వేలా, 40 సంవత్సరాలు, తండ్రి పేరు రఘుపతి, నెం.44, 946వ బ్లాక్, సత్యమూర్తి నగర్, వ్యాసర్పాడి, చెన్నై-39. ఫోన్ నంబర్: 9884189117 పోలీస్ ఇన్స్పెక్టర్ , సి-3 ఏలకిణరు పోలీస్ స్టేషన్, చెన్నై-01, నేను పైన పేర్కొన్న చిరునామాలో నా కుటుంబంతో కలిసి నివసిస్తున్నాను. నేను వాల్టాక్స్ రోడ్, ఉడ్వార్పు బుంగ అరుకులో స్టీల్ వర్క్‌షాప్ షాపు నడుపు తున్నాను. ఉడ్వార్పులో ఉన్న ఒక చిన్న చర్చిలో అసిస్టెంట్ పాస్టర్‌గా పనిచేస్తున్నాను. అందువల్ల, నేను తరచూ ఆ చిన్న చర్చికి వెళ్తూ ఉంటాను. ఈ నేపథ్యంలో 08.07.2025 తేదీన, ఎప్పటిలాగే ఉడ్వార్పులో చర్చికి వెళ్లి, మధ్యాహ్నం 12:30 గంటలకు మూత్ర విసర్జన కోసం ఉడ్వార్పు చర్చి సమీపంలో కూవం నది ఒడ్డుకు వెళ్లాను. అక్కడ ఒక పురుష మృతదేహం కూవం నది ఒడ్డున తేలుతూ కనిపించింది. వెంటనే నేను అరిచి, సమీపంలో వ్యక్తులను పిలిచి, కూవం నదిలో మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చి ఉంచాము. మృత దేహాన్ని పరిశీలించి నప్పుడు, అది సుమారు 25 సంవత్సరాలు వయస్సు ఉన్న గుర్తు తెలియని పురుషుడిగా ఉంది. మృతదేహం యొక్క మెడ భాగాన్ని స్కార్ఫ్‌తో తాకినప్పుడు, ఎడమవైపు నుండి కుడి మెడ వరకు గాయం ఉంది. కుడి చేయి భుజం నుండి కుడి చేయి ముంజేతి వరకు కత్తిరించిన గాయం ఉంది. కాబట్టి, మృతదేహాన్ని గుర్తించి, సంబంధిత వ్యక్తులకు అప్పగించి, తగిన చర్యలు తీసుకోవాలని నేను ఈ రోజు 08.07.2025 తేదీన పోలీస్ స్టేషన్‌కు హాజరై, నేను చెప్పిన వివరాలను డ్యూటీలో ఉన్న పోలీసులు రాసుకున్నారు. నేను దానిని చదివి, సరిగ్గా ఉందని నిర్ధారించాను. దయచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరాను.

స్టేషన్ ఆఫీసర్ నోట్:

పైన పేర్కొన్న ఫిర్యాదు మనవిని స్వీకరించి, ఈ రోజు 08.07.2025 తేదీన, సి- పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 185/2025, సెక్షన్ 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. తదుపరి విచారణ కోసం పోలీస్ ఇన్స్పెక్టర్ పరిశీలనకు సమర్పించబడుతుంది. ఈ మొదటి సమాచార నివేదిక యొక్క అసలు కాపీ ఫిర్యాదు మనవిని జతచేసి, తహసీల్దార్ (పురసైవాక్కంకి పంపబడుతుంది. ఇతర కాపీలు సంబంధిత ఉన్నతాధికారులకు పంపబడతాయి అని ఫిర్యాదారుడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తమిళనాడు పోలీసులు శ్రీకాళహస్తి కి సంబంధించిన ఐదు మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

## బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జూపార్క్ రోడ్డులోని ఉదయమాణిక్యం మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-26 సంవ్సతరానికిగాను 5,6,7,8,9 (ఇంగ్లిష్ మీడియం) తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు (పాత చిత్తూరు జిల్లా విద్యార్థులు మాత్రమే) ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె రేష్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12 నుంచి 18వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తులు పొందవచ్చునని, పూర్తి చేసిన దరఖాస్తులను 18వ తేదీలోపు పాఠశాలలో సమర్పించాలని ఆమె కోరారు. ప్రవేశ పరీక్ష ఈనెల 20వ తేదీ ఉదయం 10,30 గంటల నుంచి 12.30 వరకు అదే పాఠశాలలో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9000783185 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## జనసేన పార్టీ నుండి వినూత బహిష్కరణ

**- వినూతకు హత్య కేసులో సంబంధం ఉన్నట్లు చెన్నైలో కేసు**

**- శ్రీకాళహస్తి నియోజకవర్గ బాధ్యతలు నుంచి తొలగింపు...**

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ చార్జీ వినూత కోటను జనసేన పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ లు తెలిపారు. కొద్దికాలంగా పార్టీ కార్యకలాపాలకు వినూత దూరంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నివాసంలో శనివారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో వారు చెప్పారు. చెన్నైలో వినూతపై హత్యా నేర అభియోగం నమోదు కావడంతో ఆమెను పార్టీ నుంచి బహిష్కరించినట్లు వారు చెప్పారు. పార్టీ విధి విధానలకు, క్రమ శిక్షణకు ఎవరైనా భిన్నంగా నడుచుకుంటే బహిష్కరణకు గురికావడం తథ్యమని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పలుసార్లు హెచ్చించారని వారు తెలిపారు. ఎవరైనా పార్టీ గీత దాటితే బహిష్కరణ తప్పదని వినూత కోట విషయంలో నిరూపమైందని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, రాజేష్ ఆచ్చారి, బాబ్జి, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.





## కూరపాటి శంకర్ రెడ్డిని సన్మానించిన మాజీ ఏంపీటీసీ వినాయకం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్తగా నియమితులైన కూరపాటి శంకర్ రెడ్డిని అంబాక్కం పంచాయతీ సెగ్మెంట్ టిడిపి మాజీ ఎంపీటీసీ వినాయకం మరికొందరు నేతలు ఘనంగా సన్మానించారు.శనివారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో పుదుకుప్పం టిడిపి నేతలు వినాయకం సర్పంచ్ దేవేంద్రన్, ఆర్ముగందయానిది,వెంకటేష్ నాగరాజు, వినోద్, పృథ్వి, మణి, మోహన్ తదితరులు ఆయనకు శాలువ కప్పి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.

## సీఎస్ఈలో అధనంగా మరో 60 సీట్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లో సీఎస్ఈ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుకు సంబంధించి ప్రస్తుతం ఉన్న 60 సీట్లతో పాటు మరో 60 సీట్లు పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆ కోర్సుకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో 60సీట్లు పెంచి మొత్తం 120 సీట్లు ఈ ఏడాది భర్తీ చేయనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రభుత్వ కోటా కింద ఉన్న 60సీట్లతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కింద మరో 120, మొత్తం 180సీట్లు సీఎస్ఈ విభాగంలో ప్రవేశాలు కల్పించనున్నారు.

## నగరి వినాయక ఆలయ హుండీలో చోరీ



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో బేరీ వీధిలో ఉన్న సన్నిధి వినాయక స్వామి ఆలయం లో 11/07/ 2025 శుక్రవారం రాత్రి హుండీలో దొంగతన జరిగిందని ఆలయ పూజారి గుర్తించి ఆలయ కమిటీ సభ్యు లుకు తెలియజేశారు, వారు వచ్చి పరిశీలించగా ఆలయ వెనుకవైపు వున్న ఇనుపగేటు బీగలను పగలగొట్టి లోనికి ప్రవేశించి ఆలయం లో ఉన్న సిసి కెమెరా లని తెలియకుండా చేసి దొంగ చాలా చాకచక్యంగా హుండీ బీగలను పగలకొట్టి దొంగలించడం జరిగిందనీ హుండీలో సుమారు 12,000 వేల రూపాయల ఉంటుందని తెలియజేశారు, పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ కొనసాగిస్తున్నారు, చిత్తూరు నుండి చేతి వేలి ముద్ర నిపుణులు రాణించడం జరిగింది పోలీస్ తరపున వివరాలు తెలియా తెలియ రావలసి ఉంది.

## నేడు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి చౌడేపల్లి పర్యటన



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 13న చౌడేపల్లి కి రానున్నట్లు వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైశాలి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శాసనసభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా వస్తున్నారన్నారు. మండలంలోని వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్దిరెడ్డి అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు బైపాని కళ్యాణ మండపంలోని పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల యువత అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు వైకాపా విద్యార్థి సంఘం విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, జిల్లా గ్రీవెన్స్ సెల్ కార్య నిర్వహణ కార్యకర్త పవన్ రాయల్, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మంజునాథ్, రాము, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో సమీకృత బాలికల హాస్టల్‌లో దయనీయమైన దుస్థితి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి సమీకృత బాలికల వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని తెలుసుకున్న తిరుపతి రూరల్ టిడిపి నాయకులు నవీన్ రాజు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తురక అమర్నాథ్ శనివారం ఉదయం హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్లో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఒక లీటరు పాలును 140 మంది హాస్టల్ విద్యార్థులు అందరికి నీళ్లు కలిపి ఇస్తున్న వైనం. మెను ప్రకారం ఫుడ్ పెట్టకుండా పూర్తిగా నిర్లక్ష్యం, హాస్టల్లో పూర్తిగా నీరు లేకవిద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బాత్రూమ్ లో పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థినులు ముక్కులు మూసుకుని గడపాల్సిన పరిస్థితి నెలకొంది.వసతి గృహంలో విద్యార్థులచేతే అన్ని పనులు చేయిస్తున్నా వార్డెన్.నీటి సమస్యతో వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు.వసతి గృహంలో అపరిశుభ్రత, దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోని అధికారులు. బయట ఎవరికైనా చెప్తే ఏమైనా చేస్తారా అని భయపడుతున్న విద్యార్థినిలు. గతంలో ఇదే వసతి గృహంలో సమస్యలపై పలు హాస్టల్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థినిలు. ఇలాంటి పరిస్థితులు గమనించిన టిడిపి నాయకులు నవీన్ రాజు స్థానిక ఎంపీడీవోకు సమాచారం అందించగా స్పందించిన ఎంపీడీవో హాస్టల్ ను సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకున్నారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో శేఖర్ తెలిపారు.

## పెద్ద గోవిందపల్లి గ్రామంలో టిడిపి తొలి అడుగు కార్యక్రమం

**కోట మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సుపరిపాలనకు తొలి అడుగు "ప్రతి గడపకి మీ ప్రభుత్వం "కార్యక్రమం నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమం లో భాగంగా మన గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ కి ఆదేశాలతో కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి సూచనలతో శనివారం కోట మండలం కొత్తపట్నం పంచాయతీ లోని పెద్ద గోవిందపల్లి గ్రామంలో కోట మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్ కుమార్, కొత్తపట్నం నీటి సంఘం అధ్యక్షులు కోమారి శివకృష్ణ కి ఆధ్వర్యంలో "సుపరి పాలనకు తొలి అడుగు "కార్యక్రమం అట్టహాసంగా జరిగింది, ఈ కార్యక్రమం నకు గూడూరు నియోజకవర్గం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు వాటంబేటి చెంగల్ రావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించారు, ప్రతి కుటుంబంలో ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోతే తన దృష్టి కి తీసుకుని వస్తే పరిష్కారం చూపుతానని ప్రతి ఇంటికి వెళ్లి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్ కుమార్, కోమారి శివకృష్ణ, రాయపు సుమన్ కుమార్ , కోమారి శివకృష్ణ, షేక్ మస్తాన్, అల్లు మురళి, ఇంగిలాల వెంకట కృష్ణయ్య , దామరపు మురళి, నవకోటి అంకబాబు, వాకాటి పాల్గున,నాసిన ప్రభాకర్, షేక్ ఖాదర్ బాషా, తాత వెంకటయ్య, కావలి బాలయ్య, ఎంబేటి వరప్రసాద్ ,టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తప్పవు

**- శివకుమార్‌కు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు ఇచ్చిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై ఇటీవల వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్ ను అక్కడికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శివకుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నాయకుల ప్రోద్బలంతో దాడి జరిగిన విధానం గురించి శివకుమార్ వివరిస్తుంటే చాలా బాధ కలిగింది. నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలపై, మీడియా ప్రతినిధులపై ఈ తరహా దాడులు క్షమించేది లేదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. శివకుమార్ పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాము. మీడియా హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి తెలిపారు.

## 22న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు..



**తిరుపతి సిటీ,మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీ తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు నిర్వహించనట్లు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆవులపాటి బుజ్జి బాబు మాట్లాడారు.తిరుపతిలో నాయి బ్రాహ్మణులు అన్ని విధాలుగా చితికిపోయారని, ఆర్థిక ఎదుగుదల లేక చేతివృత్తి పనితోనే కుటుంబాన్ని భారంగా మోయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు.వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని తిరుపతిలోని నాయి బ్రాహ్మణులంతా ఏకతాటిగా ఉండేందుకు రాష్ట్ర చరిత్రలో తిరుపతి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరుగుతోందని చెప్పారు.ఈనెల 22వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యూత్ హాస్టల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్ లలో ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అధ్యక్షులు, కార్యదర్శి కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తిరుపతి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న నాయి బ్రాహ్మణ సంఘాలకు ఆదర్శంగా ఉండేలా పనిచేస్తామని పేర్కొన్నారు. తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ మాట్లాడుతూ ఓటర్లు తప్పనిసరిగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి మీ ఓటుతో సమర్థవంతమైన అభ్యర్థులను ఎన్నుకోవాలని అభ్యర్థించారు.ఓటింగ్ కు వచ్చే ప్రతి నాయి బ్రాహ్మణ సోదరుడికి గుర్తింపు కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు జయ కుమార్,రాఘవ, దాము,శివ కుమార్,శ్రీనివాసులు, గోవిందు పాల్గొన్నారు.ఈ ఎన్నికలకు అబ్జర్వర్లుగా రాష్ట్ర అధ్యక్షులు బుజ్జిబాబు, నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర వ్యవహరించినన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత రక్త పరీక్షలు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక ఎల్ఐసి రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు థైరాయిడ్, మధుమేహం,బిపి లాంటి రక్త పరీక్షలను డిబిఆర్ హాస్పిటల్ మరియు షాయిార్ సంజీవిని ఆయుర్వేదిక్ పంచకర్మ సెంటర్ సంయుక్త సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..షుగర్ వ్యాధిగల వారు ప్రతినెల తప్పకుండా రక్త పరీక్షలు చేసుకుని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.ఆర్.శంకర్ మాట్లాడుతూ పెన్షనర్లు ఆరోగ్యంగా ఉండటమే తమ లక్ష్యం అని,మెడికల్ క్యాంపు ద్వారా లబ్ది పొంది ఆరోగ్యానికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఉద్యోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కేఆర్.శంకర్,శేషాద్రి, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శంకర్, మునికృష్ణయ్య,శ్రీరాములు, కృష్ణమూర్తి,మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమసాగే అందమైన ప్రేమకథ జయం

**- సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు.. మీ జీ తెలుగులో**

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో. ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం ఒక ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్‌గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారావాహికను తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాం," అన్నారు. జయం సీరియల్ జులై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి. దయచేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.

## మోహన్ రాజ్ డాక్టరేట్ ప్రదానం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. శనివారం కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు నగరం, శివాజీనగర్ ఇంటర్నేషనల్ హోటల్ నందు భారత్ వర్చువల్ యూనివర్సిటీ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారి ద్వారా ఉత్తమ సోషల్ సర్వీస్, పొలిటికల్ సర్వీస్ గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ వర్చువల్ యూనివర్సిటీ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వైస్ చాన్సిలర్ నాగేశ్వర్‌రావు, డీన్ టీఎం స్వామి, చైర్మన్ తంగవేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, కృష్ణ మూర్తి, శశికర్ బాబు, గిరి,రామూర్తి, జయచంద్ర, ఫణి, కంద స్వామి, సురేష్, స్టాలిన్, హరీష్ మోహన్ రాజ్‌ను ఘనంగా సత్కరించారు.

# బాబు మార్క్...
# కూరపాటి శంకర్ రెడ్డి
# ఆగమనం





**సత్యవేడు రాజకీయ సంక్షోభానికి తెర**

**ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియామకం**

**స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజల్లో వెల్లువెత్తుతున్న నూతనోత్సాహం**

**నియోజకవర్గంపై సంపూర్ణ పట్టు సాధించేందుకు ప్రణాళిక బద్ధమైన అడుగులు**

**అందర్నీ కలుపుకుపోవడమే కూరపాటి శంకర్ రెడ్డి విజయ అజెండా**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**

ఉమ్మడి తిరుపతి జిల్లాల్లో సత్యవేడు నియోజక వర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఎప్పుడు రాజకీయంగా ఈ నియోజకవర్గం వార్తల్లో నిలుస్తూ వస్తోంది.



వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని విధ్వంసకర కార్యక్రమాలతో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు నలిగిపోయారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం విజయం సాధించినప్పటికీ కొన్ని కారణాలవల్ల సత్యవేడు నియోజకవర్గంలో అనిశ్చితి నెలకొంది. దీంతో అధికార తెలుగుదేశం పార్టీలో నాయకులు కార్యకర్తలు వర్గాలుగా విడిపోయారు. విషయం ముదిరి పాకాన పడక ముందే రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ వేశారు. సత్యవేడు నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితికి చెక్ పెట్టేందుకు అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి తిరుపతి జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపునకు విశేష కృషి చేసిన కూరపాటి శంకర్ రెడ్డిని ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రత్యక్ష రాజకీయాల్లో శంకర్ రెడ్డి పూర్తిస్థాయిలో లేనప్పటికీ వ్యాపారవేత్తగా చంద్రబాబు నాయుడుకు ఎప్పటినుండో సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాలలో అంతగా లేరన్న మాటే కానీ రాజకీయాలను నడపడంలో కూరపాటి శంకర్ రెడ్డి సమర్థత చాతుర్యంపై చంద్రబాబు నాయుడుకు ఉన్న అపారమైన నమ్మకమే కూరపాటికే బాధ్యతలు అప్పగించేలా చేసిందని స్థానిక తెలుగుతమ్ముళ్లు బలంగా చెబుతున్నారు. పార్టీ కేడర్ చిలువలు పలువలుకాకుండా ఒకతాటిపై నిలపడంలో శంకర్‌రెడ్డి సక్సెస్ అవుతారన్న విశ్వాసంతో చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ఇప్పటికే వడివడిగా అడుగులు వేస్తున్నారు.

**అందర్నీ కలుపుకుపోవడమే కూరపాటి శంకర్ రెడ్డి విజయ అజెండా....** అందర్నీ కలుపుకుపోవడమే కూరపాటి శంకర్ రెడ్డి విజయ అజెండాగా ముందుకు వెళ్తున్నారు. సత్యవేడు నియోజకవర్గంలో ఎక్కడా వర్గవిభేదాలు లేకుండా నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూరపాటి ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో సిద్ధమయ్యారు. సీనియర్ నాయకులకు ప్రాధాన్యతనిస్తూ.. జూనియర్ నాయకులను మరింత ప్రోత్సహిస్తూ.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అండగా నిలిచేవిధంగా పనిచేయాలని సంకల్పించడంతో తెలుగు తమ్ముళ్లలో నూతనోత్సాహం కనిపిస్తోంది. అనతి కాలంలోనే పార్టీపై నియోజకవర్గంపై కూరపాటి శంకర్ రెడ్డి పట్టు సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతుండడం గమనార్హం.



# సూపర్ సిక్స్ హామీలను సమర్థవంతంగా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి

**మామిడి రైతాంగాన్ని ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం**

**బంగారుపాలెంలో జర్నలిస్టుపై జరిగిన దాడి అప్రజాస్వామికం... జిల్లా ఇన్చార్జి మంత్రి**

**రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం**

**గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి మూడు 33/11 కేవీ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి... విద్యుత్ శాఖ మంత్రి**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పర్యటనకు వెళ్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రజానీకం బ్రహ్మరథం పడుతున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం. థామస్‌లు పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి సంవత్సరంలోనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా అర్హులకు సంక్షేమ ఫలాలను అంంచడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రజానీకం సంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ఇంటింటి పర్యటనకు వెళుతున్న ప్రజాప్రతినిధులకు ప్రజలు జేజేలు పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే పటిమ ముఖ్య మంత్రికి పుష్కలంగా ఉందన్నారు. తోతాపురి మామిడికి సంబంధించి గత ఏడా 2.5 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఈ ఏడాది సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నులు గుబడి ఉన్నదని తెలిపారు. మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు చెందిన మామిడి రైతులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, ట్రేడర్లతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కేజీ మామిడికి ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రూ.8లు ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.4లు, మొత్తం కేజీ తోతాపురి మామిడికి రూ.12లు గిట్టుబాటు ధర అందేలా చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గత మూడు రోజుల నుండి ఢిల్లీ పర్యటనలోఉంటూ కేంద్రం నుండి రూ.120 కోట్లను మంజూరు చేయించి రైతులకు అంంచేలా చర్యలు చేపట్టారన్నారు. బంగారు పాలెంలో జర్నలిస్ట్‌పై జరిగిన దాడిని అప్రజా స్వామికంగా భావించి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి శాసనసభ్యులు బాలగంగనపల్లి, గాదంకి, రామచేనుపల్లిలో 33/11 కెవిసబ్‌స్టేషన్ల ఏర్పాటు చేయాలని కోరారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనను సిద్ధం చేసి పంపినట్లయితే సబ్ స్టేషన్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీడాక్టర్ దగ్గు మల్లప్రసాద్ రావు తుడా చైర్మన్ కటారి హేమలత, రాష్ట్ర నాయకులు చిట్టి బాబు నాయుడు, చిత్తూరు రైతు పార్లమెంటు అధ్యక్షుడు నాగేశ్వర రాజు, జనార్ధన్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాసు, గుండయ్య, మహిళా అధ్యక్షురాలు అరుణ, కార్వేటి నగరమండల అధ్యక్షుడు చెంగల్రాయాదవ్, జయశంకర్ నాయుడు, బీసీ యువత అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా నాయకులు రెడ్డప్ప, ఇందిరమ్మ పాల్గొన్నారు.



# అత్యాధునిక వైద్యానికి చిరునామా ఎంజీఎం హాస్పిటల్స్

**8 సంవత్సరాల ప్రజలకు నిర్వీరామ వైద్య సేవలు**

**కరోనా కష్టకాలంలో ఆదుకున్న అమ్మ వంటి ఆసుపత్రి**

**అనుకూలమైన ఫీజులతో 24 గంటలు వైద్య సేవలు**

**తొట్టంబేడ, మేజర్‌న్యూస్:** వైద్యం కారాదు వ్యాపారం అన్న సిద్ధాంతంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ఎండి మయూర్ శ్రీకాళహస్తిలో ఎంజీఎం హాస్పిటల్స్‌ని ఏర్పాటు చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఈ హాస్పిటల్ ద్వారా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బిఎన్ కండ్రిగ, కేవిబి.పురం, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట మండలాల ప్రజలకు అనుకూలమైన ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అందరి మున్ననలు పొందుతోంది. అపార అనుభవం కలిగిన వైద్యులతో 24 గంటలు ఆరోగ్య సేవతో పాటు అత్యవసర వైద్య సేవలను అందిస్తూ ఎందరినో ప్రాణపాయ స్థితి నుంచి రక్షిస్తోంది. వైద్య ఆరోగ్య రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న అధునాతన మార్పులను అంది పుచ్చుకుంటూ ఇక్కడ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న వజ్ర సంకల్పంతో ఖర్చుకు ఏమాత్రం వినపడకుండా అత్యాధునిక వైద్య పరికరాలను అందు బాటులోకి తీసుకొచ్చింది.





**ఎంజీఎం హాస్పిటల్స్ సూపర్బ్ ట్రాక్ రికార్డు...** ఎంజీఎం హాస్పిటల్స్ ఏర్పాటుచేసిన 8సంవత్సరాల కాలంలో ఇంకె వరికి సాధ్యం కానంతగా ఇక్కడి వైద్యులు అందించిన సేవలను ఓసారి పరిశీలిస్తే.. ఎవ్వరైనా సూపర్బ్ ట్రాక్ రికార్డు అని ప్రశంసించకుండా ఉండలేరు. ఇప్పటివరకు దాదాపు 500 హార్ట్ ఎటాక్ కేసులు, 5,000 టుడే ఎకో స్కానింగ్లు, 500పాయిజన్, పాముకాటు చికిత్సలు, 1300 ఆర్థో ఆపరేషన్లు, 400 గైనిక్ ఆపరేషన్లు, 900 జనరల్ ఆపరేషన్లు, 30పుర్రె సంబంధిత కేసులు, యూరో, ఈఎన్టి కేసులకు సంబంధించిన దాదాపు



4500 ఆపరేషన్లు చేయగా ఇందులో దాదాపు 2,500 ఆపరేషన్లు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్య చికిత్సలు అందించడం ద్వారా వేలాదిమంది రోగులకు స్వాంతన చేకూర్చారు.

**కరోనా కష్టకాలంలో అమ్మలా ఆదుకున్న ఎంజీఎం ఆస్పత్రి...** కరోనా కష్టకాలంలో శ్రీకాళహస్తి సమీప మండలాల ప్రజలకు ఎంజీఎం ఆసుపత్రి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. కరోనా అనగానే చిగురుటాకుల వణికిపోయిన ఇక్కడ ప్రజలకు నేనున్నానంటూ ఎంజీఎం హాస్పిటల్స్ ఎండి మయూర్ ఖర్చుకు ఏమాత్రం వెనకాడ కుండా జిల్లాలోనే మొట్టమొదటి ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకు



ఆయువులూదారు. అంతేకాకుండా ఎంజీఎం హాస్పిటల్స్ లో అత్యవసర వైద్యసేవలకు నాలుగు వెంటిలేటర్లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య సేవలో తాము ఎప్పుడు ముందుంటామని స్పష్టం చేస్తున్నారు ఎంజీఎం హాస్పిటల్స్ ఎండి మయూర్. శ్రీకాళహస్తి సమీప ప్రాంత ప్రజలకు ఆరోగ్య సంజీవినిగా మారిన ఎంజీఎం హాస్పిటల్స్ సేవల ను ఎప్పటికీ ఇక్కడి ప్రజలు స్మరించుకుంటూనే ఉంటారు. అందుకు కారణమైన ఎండి మయూర్ నిత్య అభినంద నీయుడు అని స్వాంతన పొందిన ఎందరో రోగులు వారి బంధుమిత్రులు చెబుతూనే ఉంటారు.



# కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారు

**రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని కాజూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర మేయర్ కుమారి ఆముద, పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు, చూడా చైర్ పర్సన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ, కాజూరు రాజేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాజూరుకి విచ్చేసిన రాష్ట్ర మంత్రి మండిప్ల రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి పుష్పాలు, గజమాలతో కాజూరు ప్రాంత కూటమి నాయకులు, కార్య కర్తలు, ప్రజలుఘన స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ.. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాజూరు ప్రజలకు వివరించారు ప్రజా ప్రతినిధులు, మంచి ప్రభుత్వం అంటూ.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రశంసించి.., మళ్లీ మాకు కూటమి ప్రభుత్వమే కావాలం టూ తమ ఆకాంక్షను కాజూరు ప్రాంత ప్రజలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియ జేసారు.



# వర్సిటీ ఉన్నతికి కృషి చేద్దాం

**ఘనంగా వేద విశ్వవిద్యాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందేందుకు సమిష్టిగా కృషి చేద్దామని వర్సిటీ అధికారులు పిలుపునిచ్చారు. వేదిక్



వర్సిటీ సంధ్యావందనశాలలో శనివారం విశ్వవిద్యాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఖానస ఆగమ పౌరోహిత్య విభాగ అధ్యాపకుల ఆధ్వర్యంలో సుదర్శన సహిత పారమాత్మికహెూమ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భాస్కరుడు హాజరయ్యారు. హెూమ పూర్ణాహుతి అనంతరం వర్సిటీ సంఖాయ ప్రముఖులు బ్రహ్మశ్రీ ఆచార్య గోలి సుబ్రహ్మణ్య శర్మ, ఐకేఎస్ డైరెక్టర్ ఆచార్య తారకరామ కుమార శర్మ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో టీటీడీ సంపూర్ణ సౌజన్యంతో వేదిక్ వర్సిటీ ప్రారంభమైందన్నారు. 19 సంవత్సరాల కాలంలో వేద, ఆగమ, పౌరోహిత్య,వేదాంగ, వేద భాష్య, విభాగాలలో సాంప్రదాయ పద్ధతిలో అధ్యయనం, పరిశోధన, ప్రచురణ పెద్ద ఎత్తున జరిపి యూజీసీ గుర్తింపు సాధించడం జరిగిందన్నారు. వర్సిటీలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ, విదేశాలలో అనేక ధార్మిక సంస్థలలో ఉన్నత పదవులలో రాణిస్తున్నారని తెలిపారు. వర్సిటీలో ప్రవేశాలు పొందిన నూతన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వర్సిటీ అధికారులు, టీటీడీ అధికారులు సంపూర్ణ సహకారం అందించనున్నారని చెప్పారు. శ్రీవారి ఆశ్సీసులతో ఉత్తమ విద్యార్థులగా రాణించి వర్సిటీకి మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం వర్సిటీ అధికారులు నూతన విద్యార్థులకు ఉచిత వస్త్ర ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి అంజిరెడ్డి, సంయోజకులు డాక్టర్ భరత శేఖరాచార్యులు, డాక్టర్ నీలకంఠం, సత్యనారాయణాచార్యులు, డాక్టర్ భావనారాయణాచార్యులు, డాక్టర్ టి బ్రహ్మాచారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రూ.600 కోట్ల రీయింబర్స్‌మెంట్ విడుదల

## - నిధులు విడుదలపై తెలుగు యువత హర్షం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పెండింగ్ లోని ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు 600 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. నిధులు విడుదలపై తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రానీయకుండా వారికి అండగా ఉన్నారని, యువతకు మంత్రి లోకేష్ ఆదర్శ నాయకుడిగా నిలుస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి కళాశాలకు అర్హత లేకపోయినా ఫీజు రియంబర్స్మెంట్లో అధిక ఫీజులు కేటాయించారన్నారు. అర్హత లేని అధికారులు అందలం ఎక్కించారని విమర్శించారు. ఉన్నత విద్యని వ్యవస్థని గత ప్రభుత్వంలో హేమచంద్రారెడ్డి సర్వనాశనం చేశారని ఆనంద్ గౌడ్ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కావడంతో ప్రైవేట్ కళాశాలలో ఊపిరి పీల్చుకున్నాయని, వైసీపీ ప్రభుత్వంలో కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక అగమ్య గోచరంగా తయారైందని, విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ బకాయిలను కూడా విడుదల చేసి విద్యార్థుల పాలిట ఆపన హస్తం అందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలియజేశారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు విశేషాలు అలంకరణ గావించారు. పట్టణం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## -మంత్రికి ఏపీఈసీఈఏ 3045 వినతి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఈసిఇఏ జి-3045) నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి జిల్లా పర్యట నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను 3045 అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2022 పీఆర్సీ వేతన సవరణలో పెరిగిన జీతభత్యాల తాలూకా అరియర్స్ ను వెంటనే చెల్లించాలన్నారు.సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించాలని,గ్రాట్యూటీ చెల్లించాలని,మెడికల్ అండ్ రిస్క్ కవరేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఈపీఎఫ్ రికవరీ గ్లాండ్ జీతంపై చేయాలని,జెన్కో ట్రాన్స్కో డిస్కం లలో పనిచేసే ఉద్యోగులతో సమానంగా కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని తెలిపారు.మూడు దశాబ్దాలుగా 24/7 సేవలందిస్తున్నటువంటి కార్మికులను క్రమబద్ధీకరించి సంస్థలు విలీనం చేయడానికి శాశ్వత విధానం రూపొందించాలని అభ్యర్థించారు. సమావేశంలో అసోసియేషన్ జోన్ ప్రెసిడెంట్ ఏ.రాజు,తిరుపతి టౌన్ అధ్యక్షుడు గుణ,ప్రధాన కార్యదర్శి చంద్ర,,జాయింట్ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య,రాయల చెరువు సెక్షన్ ప్రతినిధి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# శాసమ నాయుడు కండ్రిగలో సుపరి పాలనలో తొలి అడుగు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో తొట్టంబేడు మండలం శేషం నాయుడు కండ్రిక పంచాయతీలో ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు సమక్షంలో బూత్ ఇంచార్జ్ విజయ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. గవర్నమెంట్ కొత్త పాలసీ విధానాలు గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి లెక్కల మురళి నాయుడు, పంచాయతీ అధ్యక్షులు దారపునేని ప్రభాకర్ నాయుడు ,పంచాయతీ ఉప సర్పంచ్ కంచిపల్లి రాజేష్, మండల్ ఎస్సీ సెల్ నాయకులు పరుశురాం, వార్డు సభ్యులు రామానాయుడు, తదితర మండల నాయకులు పన్నీరు కాలువ వెంకటాచలం. రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం, బసవయ్య పాలెం అడ్వకేట్ కమల్, చెంచయ్య, మహిళా మండలి పార్టీ అధ్యక్షులు రమాదేవి, సర్పంచ్ మేకల మాధవి, హైమావతి, చంద్రకళ, శేషమ నాయుడు, శంకర్ నాయుడు, వాసు నాయుడు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పదం వైపు దూసుకెళుతున్న ఆంధ్ర రాష్ట్రం : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

- 4 పంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- కాదలూరు పంచాయతీలో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నెలవల
- భారీ సంఖ్యలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**తడ, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం కూటమి పాలనలో ప్రగతి పదం వైపు దూసుకెళ్తుందని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తడ మండలంలోని కాదలూరు గ్రామ పంచాయతీ నందు వేలూరు చంద్రయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖిగా మాట్లాడారు గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు ముందుగా గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు ఎమ్మెల్యే కి గ్రామ



ప్రజలు ఘన స్వాగతం పలికారు పూలమాలలు వేసి అభినందించారు. గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలపై గ్రామ ప్రజల వద్ద ఎమ్మెల్యేకి అర్జీలు స్వీకరించారు వెంటనే గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో శేఖర్ నాయకుని కోరారు. అనంతరం వెండ్లూరుపాడు పంచాయతీలో పర్యటించి ప్రభుత్వం అభివృద్ధి చేసిన పథకాలపై కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేనాటి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో తడ మండల టిడిపి నాయకులు వేలూరు చంద్రయ్య, వేనాటి రాజారెడ్డి, రవి, బొమ్మన శ్రీధర్, బొమ్మన ఏకాంబరం , సెల్వం, బొమ్మన పళని, టిడిపి మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, వేలూరు మధు, కే చెంచురామయ్య, ఎంపీడీవో శేఖర్ నాయక్ ,కాదలూరు సర్పంచ్ రామ్మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటా వినుత చంద్రబాబు మాజీ డ్రైవర్ రాయుడు హత్య

## - కోటా వినుత చంద్రబాబు అరెస్ట్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి కోటా వినుత నాయకురాలి భర్త చంద్రబాబు ఆధ్వర్యంలో మాజీ డ్రైవర్ రాయుడును దారుణ హత్య చేయించడం జరిగింది. కేసుకు సంబంధించిన వివరాలు వెలుగులోకి రావడం జరిగింది. కోట వినుత చంద్రబాబు దగ్గర పనిచేసే డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడును గత మూడు నెలలుగా



చిత్ర హింసలకు గురిచేసి చేస్తున్నట్లు తెలిసింది. ఆపై రాయుడను తమిళనాడులో హత్య చేయించి చేతులు దులుపుకోవాలని చూశారు. రాయుడును, హత్య చేసి కువం నదిలో పడేశారు. ఈ కేసులో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్చార్జి వినూత దంపతులు అరెస్ట్ అయ్యారు. హత్య కేసును ఛేదించిన తమిళనాడు పోలీసులు కోటా వినూత, ఆమె భర్త చంద్ర బాబుతో సహా ఐదుగురిని అరెస్ట్ చేశారు. మా దగ్గర పని చేసిన డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు మా సమాచారం మొత్తం మాకు కాని వారికి వీడియోలు. ఆడియోలు పంపారని అభియోగంతో కోట వినిత చంద్రబాబు ఈ దారుణానికి ఒడి కట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం లోని ప్రజా ప్రతినిధులకు జనసేన పార్టీ రహస్యాలను చేరవేశారని రాయుడుపై అభియోగాలు ఉన్నాయి. దీని ఫలితంగా ఈనెల 8 వతేదీ చెన్నై కూవం నది 4 వప్రవేశం ద్వారం వద్ద ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డు వెనుక రాయుడు శవం లభ్యమైంది. తమిళనాడు సెవెన్‌వెల్స్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా హత్యలో పాల్గొన్న శివకుమార్, గోపి, దాసర్, చంద్రబాబు, వినుతలను అరెస్ట్ చేశారు. నిందితులను శ్రీకాళహస్తికి తీసుకొచ్చి విచారణ జరుపు తున్నట్లు తమిళనాడు పోలీసులు తెలిపారు. పోలీసులు ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, రాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినూత డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ హత్యకు గల కారణాలు పరిశీలిస్తే కోట వినుత చంద్రబాబు జనసేన పార్టీ విషయాలు. వారి వ్యక్తిగత విషయాలు. కోట ఇంత చంద్రబాబుకు కాని వారికి చేరవేయడం జరిగిందని రాయుడు పై అనేక అభియోగాలు ఉన్నాయి. గతంలో కూడా రాయుడుకు మాకు ఎటువంటి సంబంధాలు లేవని పత్రిక ప్రకటనలో ఇవ్వడం జరిగింది. వ్యక్తిగత వ్యవహారాలు సమాచారాలను ఇతరులకు చేర వేయడంలోనూ, తన సొంత విషయాలను, చిత్రీకరించడంలో అలవాటు పడినట్లు రుజువులు తెలందంతో వినూత భర్త చంద్రబాబు మృతుడు రాయుడిని చిత్ర హింసలకు గురిచేసి, హత్య చేసిన అనంతరం శవాన్ని చెన్నైలో కూవం నదిలో పడేసినట్లు తెలుస్తోంది. హత్యకు ఖచ్చితమైన కారణాలు ఇంకా స్పష్టం కానప్పటికీ, వ్యక్తిగత విషయాలలుతో హత్య చేసి ఉండవచ్చని పోలీసులు అనుమా నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌లో నిందితులు రాయుడిని గోడౌన్ నుంచి బలవంతంగా తీసుకెళ్లడం, ఆ తర్వాత చెన్నైలో శవాన్ని వదిలేసిన దృశ్యాలు రికార్డు అయినట్లు సెవెన్ వెల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కస్తూర్బ స్కూలుకు సీసీ కెమెరాలు, కంప్యూటర్ పరికరాలు వితరణ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం కస్తూర్బ మోడల్ స్కూల్ వసతి గృహానికి నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్, దాత కూరపాటి శంకర్ రెడ్డి పలు సీసీ కెమెరాలు,కంప్యూటర్ పరికరాలను వితరణ చేశారు.జూలై 10వ తేదీన కస్తూర్బ కెవిబి పురం మోడల్ స్కూల్లో గురు పూర్ణిమను పురస్కరించుకుని నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కురపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ నేపథ్యంలో మోడల్ స్కూల్ వసతి గృహల్లో ఉంటున్న బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్ పరికరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డిని అభ్యర్థించారు.ఈ నేపథ్యంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన శంకర్ రెడ్డి త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ పరికరాలు కూడా అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులను వెచ్చించి కొనుగోలు చేసిన సీసీ కెమెరాలను శనివారం కస్తూర్బా మోడల్ స్కూల్లో బిగించే పనులు మొదలయ్యాయి.దీంతోపాటు కంప్యూటర్ పరికరాలను కూడా అందించడం జరిగింది.ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా మోడల్ స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై దాత కురపాటి శంకర్ రెడ్డికి ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు,అటు ఉపాధ్యాయ బృందాలు ఆనందం వ్యక్తం చేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పి.ఎస్. మునిరత్నం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్య క్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జ్ పీస్ మునిరత్నం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుప్పం మున్సిపాలిటీలో 20 వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యేంద్ర శేఖర్, సోము శేఖర్, నాను తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లూరు ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులును పరామర్శించిన గూడూరు ఎమ్మెల్యే

**కోట, మేజర్‌న్యూస్ :** కోట మండలం విద్యానగర్ లో స్వర్గస్తులైన వాకాడు మండలం కల్లూరు కొత్తపాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పెళ్లూరు ప్రభాకర్ రెడ్డి భౌతికకాయానికి శనివారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పూలమాల వేసి నివాలర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో పాటు వాకాడు మండల టిడిపి అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి, కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, కోట మండలానికి చెందిన టిడిపి నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి,జలీల్, కె మధు యాదవ్, తదితరులు పెళ్లూరు ప్రభాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కట్టే బోయిన నాగలక్ష్మి పార్థివ దేహానికి నివాళులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** మండలం బోను పల్లి గ్రామంలో కట్టే బోయిన నాగ లక్ష్మి అనారో గ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు సూచనలతో శనివారం మండల వైఎస్ఆర్‌పి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షుడు గంగయ్య మృతురాలు పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌లో మెరుగైన వసతులు కల్పించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని బీసీ హాస్టల్స్ లో బాలురు బాలికలకు మెరుగైన వసతులు కల్పించాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్వూరు నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థుల హాస్టల్స్ లో సరైన వసతులు లేక అధ్వానంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని హాస్టల్స్‌లో మెనూ ప్రకారం భోజన సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, ఇది బిసి విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శించారు. ఇందుకు నిదర్శనం ఇటీవల శ్రీకాళహస్తిలో బిసి బాలుర, బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారన్నారు. ఇదే కోవలో శనివారం చంద్రగిరి లోని బీసీ బాలికల హాస్టల్లో సరైన వసతి సదుపాయాలు లేక మెనూ ప్రకారం భోజనం కల్పించడం లేదని విద్యార్థులు ధర్నాకు దిగారు. తక్షణమే కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బిసి హాస్టల్స్ ను సందర్శించి విద్యార్థులకు మెరుగైన వసతి సదుపాయాలుతో పాటు నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న వార్డనులను విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## బండివానిపల్లిలో రైతులు కేబుల్ వైర్లు దొంగతనం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలో అముదూరు పంచాయతీ బండి వానిపల్లి గ్రామంలో గుండాల సుబ్బరామయ్య అనే రైతు పొలంలో ఉన్న మూడు మోటర్ల కేబుల్ వైర్లను, 40 మీటర్లు ఉన్న వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి పూట కేబుల్ వైరు దొంగతనం చేయడం జరిగింది. పక్క గ్రామమైన పరమాలపల్లి గ్రామం పుండయ్య అతని మోటార్ దగ్గర కేబుల్ వైరు కట్ చేయడం కూడా జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కేబుల్ వైర్లు దొంగలించే వారిని పట్టుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## మీటింగ్ భవనం కావలెను



**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ముడి బాపనపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మీటింగ్ భవనం కావాలని శనివారం మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్ సూర్య విలేకరితో అన్నాడు ఆయన మాట్లాడుతూ ఈ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రింద ఏఎన్ఎంలు 27 మంది ఆశా వర్కర్లు 45 మంది ఎమ్ ఎల్ హెచ్ పీ లు 20 మంది ఓపి స్టాఫ్, సూపర్వైజర్లు 15 మంది పనిచేస్తున్నారని సెక్టార్ మీటింగ్ లు ట్రైనింగులు ఆశ వర్కర్ల మీటింగ్లు బుధవారం శనివారం ఏఎన్ఎం ల మీటింగ్ లు ఇక్కడ జరుగుతాయి అందువలన పీహెచ్ సి ఆవరణంలో మీటింగ్ హాల్ భవనం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు అలాగే మండల పరిసర ప్రాంతంలో 21 సచివాలయాలు కలవని అన్ని సచివాలయాల ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్ తీసుకొని వెళ్లాలని మండల పరిధి దూరం ఉందనిమరొక పిహెచ్ సినీ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.

# రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రద్ధతో కృషి చేస్తుంది

## మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం శ్రద్ధతో కృషి చేస్తూ ఉందని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండల పరిధిలోని అబకల దొడ్డి కాలనీలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శాంతిపురం మండలంలో మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఏడాది సుపరిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాలనీవాసులకు వివరించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని వివరించారు. ప్రతినెలా ఒకటో తేదీన 4000 రూపాయల పింఛన్లు అందడం జరుగుతున్నది అన్నారు. మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతున్నదని వివరించారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి డబ్బులు వారి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకుగాను ప్రధానంగా 16 వేల పైబడి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పేదలు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకుగాను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు.

## చంద్రబాబు మోసపూరిత అబద్దాలతో గద్దెనెక్కడం ఆయన నైజం : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని సత్య సాయి కళ్యాణ మండపంలో మాజీ ముఖ్య మంత్రి వైయ స్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో శనివారం బాబు షూరిటీ మోసం గ్యారెంటి పేరుతో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే కిలివేటి ఆధ్వర్యంలో బాబు షూరిటి మోసం గ్యారెంటి అనే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు మోస పూరిత అబద్దాలతో గద్దెనెక్కడం. గెలిచాక అంతా తూచ్ అనడం ఆయన నైజం. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాలతో ప్రజలను మరో సారి మోసం చేశారని. అన్నారు. ఈ కార్యక్రమంలో మాజా యన్. డి.సి. చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి. రాష్ట్ర నాయకులు కే. రాజా రెడ్డి, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు ఎ. అనిల్‌రెడ్డి, నాయు డుపేట మున్సిపాలిటి చైర్మెన్ కటి కం దీపిక, కృ పాకర్ రెడ్డి, మున స్వామి నాయుడు, జట్టి వేణు, నాయుకులు, కార్యకర్తలు, అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ అధికారం పోయిన మీ పవర్ తగ్గలేదు

**- కాంట్రాక్టర్ రమేష్**



పుంగనూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని భీమ గాని పల్లి పంచాయతీ గుట్టపల్లి గ్రామానికి చెందిన బి అంజప్ప శనివారం మాట్లాడుతూ రెడ్డెమ్మయిన తన అత్త పేరు మీద 15 రోజులు మునిపే ట్రాన్స్ఫార్మర్ తీసుకుని వచ్చి కాంట్రాక్టర్ కంగా నెల్లూరు రమేష్ పొల్లుదగ్గర పెట్టారని పోలుకు కరెంటు వైర్ లాగారని దిమ్మె కట్టిన పోల్సాన్ నుకు ట్రాన్స్ఫార్మర్ పెట్టాదని కనెక్షన్ ఇవ్వకుండా ఏడి ఏఈ లైన్ మాన్ చెప్పిన వినలేదని మీ అధికారం పోయిన మీ పవర్ తగ్గలేదని హేలన చేస్తున్నారన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై వెలసి ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సత్య ప్రమాణాల కోసం పలువురు తరలి వచ్చారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి లకు విశేషాభిషేకము అలంకరణ గావించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.







## టీడీపీ వీరాభిమాని ఇకలేరు ఏడుకొండలు అంత్యక్రియల్లో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** తన రాజకీయంలో అడుగుపెట్టినప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ అంటే ప్రాణంగా,తన గ్రామ పంచాయతీ నందు గతంలో సర్పంచ్ గా కూడ బాధ్యతలు చేపట్టి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి,పంచాయతీలో ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరించుకుంటూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూడ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన టీడీపీ వీరాభిమాని మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి చెందిన కోవూరు ఏడుకొండలు ఇక లేరు అన్న వార్త వినగానే ప్రతి ఒక్కరికి కంటతడి పెట్టిస్తుంది.శుక్రవారం గుండె పోటుతో మృతి చెందిన కోవూరు ఏడుకొండలు (47) అంత్యక్రియలు పెన్నేపల్లి గ్రామం నందు శనివారం జరిగాయి.టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ టీడీపీ నాయకులతో కలసి గ్రామంలోనే ఉండి అంత్యక్రియలు ముగిసేవరకు అంతా తానై కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఏదైనా ఇబ్బంది జరిగితే అదే సామాజిక వర్గానికి చెందిన వారు పక్కకు తప్పించుకుంటున్న నేపథ్యంలో టీడీపీ నాయకుడు ఏడుకొండలు మృతి పట్ల అయన పడిన మనోవేదన చెప్పుకోవలసిన అంశం. ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీకి వీరాభిమాని ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

**మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం:** గుండెపోటుతో మృతి చెందిన కోవూరు ఏడుకొండలు కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు గాలి రమేష్ నాయుడు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. ఏడుకొండలు మృతి విషయం తెలుసుకున్న ఆయన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణముఖి నది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్ ఆ పార్టీ నాయకులు అక్కరపల్లి గోపాల్ రెడ్డి శ్రీనివాసులు నాయుడు కలవకోలు మునిష్ తో కలిసి ఏడుకొండల మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కృపాలక్ష్మికి ఘన సత్కారం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌పి సమన్వయకర్త కృపాలక్ష్మికి వెదురుకుప్పం మండలంలోని పిఆర్పి ఫంక్షన్ హాల్ లో వైసీపీ శ్రేణులు ఘన సత్కారం చేశారు. బాబు షూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమానికి ఆమె శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీ శ్రేణులు కృపాలక్ష్మికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టె సుబ్రమణ్యం, జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు రాధికా పురంధర్ రెడ్డి, వైఎస్ఆర్‌పి మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 5వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ పోటీలు ప్రారంభం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్-2025 పోటీలు తిరుపతిలోని గిరిజన భవన్ ఇండోర్‌హాల్‌లో జులై 12న ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో సబ్-జూనియర్, క్యాడెట్ (బాయ్స్, గర్ల్స్) విభాగాల్లో రాష్ట్రం నలుమూలల నుండి అథ్లెట్లు పాల్గొన్నారు.దీపప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ క్రీడా భారతి అధ్యక్షులు ఎం.వి.మణిక్యాలు (ఒలింపియన్), భారతీయ జనతా పార్టీ, తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు సి.చంద్రప్ప, ఏపీ క్రీడా భారతి కార్యదర్శి పి.ధనంజయ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎన్.శశిధర్, విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, ఎస్‌జిఎఫ్ తిరుపతి జిల్లామాజీ కార్యదర్శి జయరామయ్య,ఏపీ ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మురళీకృష్ణ,ఏపీ గ్రాప్లింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఏ.జి. రేఖా రాణి, విష్ణువర్ధనిలు పాల్గొనట్లు ఏ.పి స్పోర్ట్స్ క్రీడ భారతీ జాయింట్ సెక్రటరీ, సభాధ్యక్షులు సురేంద్ర రెడ్డి తెలిపారు. అతిథులు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని, ఈ తరహా పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ పోటీలు జులై 13వ తేదీ వరకు కొనసాగుతాయి, విజేతలకు మెడల్స్, బహుమతులు అందజేయబడతాయని తెలిపారు.



## అరవపాలెంలో 20న ఆడికృతిక ఉత్సవాలు

**సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించండి, తరించండి సుందర రాజారెడ్డి**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఆషాడ మాసంలో సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కృత్తికా నక్షత్రం వచ్చే రోజు ఈనెల 20వతేదీ ఆదివారం చిట్టమూరు మండలం అరవపాలెంలో వళ్ళీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆడికృతిక ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు పుణ్యాహవచనం, విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే ఉత్సవాలలో 10 గంటలకు పంచామృత ద్రవ్యఅభిషేకం, అదేరోజు సాయంత్రం 4 గంటలకు పూల కావడి ఉత్సవం, 7 గంటలకు అన్న దానం, 9 గంటలకు కళ్యాణోత్సవం, 11గంటలకు గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆడికృత్తిక రోజున స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలతో పాటు విశేష పూజలను భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపిన నల్లారెడ్డి సుందర రాజారెడ్డి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.



## టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయ సమావేశం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ శ్యామలరావు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్ కలిసి దేవాదాయ శాఖ, టీటీడీ మధ్య పెండింగ్‌లో ఉన్న సంయుక్త అంశాలపై శనివారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కూడా పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఉపకార్యదర్శి సుధాకర్ రావు, ఏపీ దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి.వి.ఆర్.శేఖర్, పలువురు టీటీడీ, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## జేడి నెల్లూరులో సుపరిపాలనలో తొలి అడుగు

**జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్**

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పర్యటనకు వెళ్ళిన ప్రజా ప్రతినిధులకు ప్రజానీకం బ్రహ్మరథం పట్టిపుష్పాలు కూరగాయలతో తయారుచేసిన గజమాలతో స్వాగతం పలికారు శనివారం గంగాధర్ నెల్లూరు మండలం నెల్లెపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం.థామస్ పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి ఎంపీ, ఎమ్మెల్యేతో కలిసి జీడి నెల్లూరులో అన్న క్యాంటీన్‌కు భూమి పూజ చేశారు. అలాగే 25లక్షలు ఎంపీ నిధులతో నెల్లెపల్లెలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. మంత్రులు ఎంపీ ఎమ్మెల్యేలు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన తొలి సంవత్సరంలోనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కంకణ బద్ధులై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్లప్రసాద్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చుడ చైర్మన్ కటారి హేమలత. జీడినెల్లూరు మండల అధ్యక్షుడు స్వామిదాసు, జిల్లాయాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్ ఎస్ఆర్‌పురం మండల పార్టీఅధ్యక్షుడు జయశంకర్ నాయుడు జిల్లానాయకులు రాజశేఖర్ నాయుడు మాజీ ఎంపిటిసి మోహన్‌మురళి మహిళా అధ్యక్షురాలు అరుణ ఇందిరమ్మ పాల్గొన్నారు.




**జనం కోసమే సూర్య**


మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|


## తిరుమలలో టీటీడీ ఈఓ విస్తృత తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయాన్ని ఆధునీకరించేందుకు చేపట్టిన ప్రణాళికలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. భవిష్యత్తులో యాత్రికుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అధునాతన సౌకర్యాలతో సీఆర్వోను ఆధునీకరించేందుకు ఉన్న అవకాశాలను అధికారులతో ఆరా తీశారు.

అదేవిధంగా నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని పరిశీలించి వెయిటింగ్ హాళ్ళు, శుభ్రత, భద్రత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ తనిఖీల్లో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డీఈ చంద్ర శేఖర్, డిప్యూటీ ఈవోలు భాస్కర్, సోమన్నారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.




**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|



## మంత్రులకు సన్మానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లను వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి సన్మానించారు. మండలంలోని సమస్యలను మంత్రులు,ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు

## నేడు మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** సనాతర ధర్మ వారధి కేసీ దాస్ ట్రస్ట్ విభాగ సమన్వయ కర్తలు కె. రాధాకృష్ణ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం తిరుచానూరులోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనుంది. కేసీదాస్ స్మారక సేవా సంస్థకు ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ గురు దంపతి పూజ్య బ్రహ్మశ్రీ కల్వకోలను శ్రీరామచంద్రమూర్తి, అమ్మ జయలక్ష్మి శుభ ఆశీస్సులతో, వారి సమక్షంలో లోక కళ్యాణం. అనే సంకల్పంతో సామాన్య భక్తునికి అందుబాటులో నిర్వహించనున్నారు. భగవంతునికి భక్తునికి వారధులుగా ఎన్నో సంవత్సరాలుగా కోటి హనుమాన్ చాలీసా గణపతి మూల మంత్రం, సీతారామ కళ్యాణం, సామూహిక వరలక్ష్మి వ్రతం, కార్తీక మాసంలో శివార్చన వంటి ఎన్నో కార్యక్రమాలను ఆన్లైన్లో సమూహి కంగా నిర్వహిస్తున్నామని, ప్రతి భక్తుడు, భక్తురాలు సద్వినియోగం చేసుకోవాలని బ్రహ్మశ్రీ కల్వకొలను రామచంద్రమూర్తి, జయలక్ష్మి దంపతులు విజ్ఞప్తి చేశారు.

## మిగిలిపోయిన సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

- బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ



**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో మిగిలిపోయిన సీట్లు భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5,6,7,8 తరగతులతో పాటు 9వ తరగతిలోనూ మిగిలిపోయిన సీట్లు భర్తీకి సంబంధించి ప్రవేశ పరీక్షల నిమిత్తం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు.స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటోను తీసుకొచ్చి దరఖాస్తులను పూరించి సమర్పిస్తే విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూలై 20వ తేదీన ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షల్లో వచ్చే మార్కులు ఆధారంగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.జూలై 12 నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తులు కళాశాలలో అందుబాటులో ఉంటుందన్నారు.దరఖాస్తులు సమర్పించుకోవడానికి జూలై 19 తుది గడువు అన్నారు.మరిన్ని వివరాల కోసం ప్రధాన ఆచార్యులు మొబైల్ నెంబర్లు 9912182725,7989369199నుసంప్రదించాలన్నారు.

## నేటి నుంచి ఇంజనీరింగ్ వెబ్‌ఆప్షన్లు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఏపీఈఏపీసెట్-2025 కౌన్సిలింగ్ కు వెబ్ ఆప్షన్లు ఎంపిక ప్రక్రియ ఆదివారం నుంచి కొనసాగనుంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్న అభ్యర్థులు బుధవారం నుంచి ఈనెల 18వ తేదీ వరకు తమకు నచ్చిన కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సులను ఆన్లైన్లో ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. 19వ తేదీన వెబ్ ఆప్షన్లు మార్పుకు అవకాశం కల్పించిన ఉన్నత విద్యామండలి, 22వ తేదీన సీట్ల కేటాయించనుంది. సీట్లు సాధించిన విద్యార్థులు ఈనెల 23 నుంచి 26వ తేదీలోపు తమకు కేటాయించిన కళాశాలలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది

## వైస్ ఎంపీపీ సరోజిని మృతిపై జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి సంతాపం



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ( వైయస్ఆర్సీపీ) సరోజినీ మృతిపై స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలవల్ల వైస్ ఎంపీపీ సరోజినీ శనివారం ఉదయం మృతి చెందారు.వైస్ ఎంపీపీగా అభివృద్ధికి బాట వేసినట్టు ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.వైస్ ఎంపీపీ సరోజినీ మృతి వైఎస్ఆర్సిపి పార్టీకి తీరని లోటని ఆమె చెప్పారు.ఈ నేపథ్యంలో రాబర్ట్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# మామిడి రైతులపై జగన్ రెడ్డి కుట్రలు మరొకసారి బట్టబయలు...

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మామిడి రైతులపై కుట్రపూరిత అనాలోచిత నిర్ణయాలు కర్ణాటక సాక్షిగా మరొకసారి బట్టబయలు అయ్యాయని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. రేణిగుంట రోడ్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తోతాపూరి మామిడి ఉత్పత్తి ఏడాదికి సగటున 2.5 లక్షల టన్నులు ఉంటుందన్నారు. కానీ ఈ ఏడాది ఏడు లక్షల టన్నులకు పంట దిగుమతి జరిగిందన్నారు. పెద్ద ఎత్తున మామిడికాయలు మార్కెట్ కు రావడంతో ధర పడిపోతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా రైతులను ఆదుకునేందుకు సత్వర చర్యలు చేపట్టిందన్నారు. రైతులు అడగకముందే కిలోకు నాలుగు రూపాయల సబ్సిడీని అందించి రైతన్న వద్దనున్న ఆఖరి కాయ వరకు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలిచ్చిన అలజడి సృష్టించాలన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి కుట్రలు చేశాడన్నారు. తోతపురి మామిడి కి కర్ణాటక రాష్ట్రంలో కంటే ఆంధ్రప్రదేశ్లో ధర ఎక్కువగా ఉందని కావున మాకు ఏపీలో అమ్ముకోవడానికి అనుమతించాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గత నెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు అన్నారు. కర్ణాటకలో కేజీ మామిడి నాలుగు రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని ఆ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే మంజునాథ్ చెప్పిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అక్కడ 16 రూపాయలకు కేజీ కొంటున్నారని తప్పుడు ప్రచారం చేసి రైతుల్లో ఆందోళన కలిగించిన రైతుల ద్రోహి వైసిపి నాయకులని పేర్కొన్నారు. బంగారుపాళ్యంలో రైతులను పరామర్శించే పేరుతో మార్కెట్ యార్డుకు వెళ్లి కార్యకర్తలతో రైతుల ముసుగేసి పట్టపగలు భీభత్సవం సృష్టించి నిజమైన రైతులను స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి మీడియాపై దాడులకు దిగిన వైసిపి దండుపాళ్యం బ్యాచ్ అంటే తప్పేముందన్నారు. రైతుల కష్టాన్ని అవమానిస్తూ రోడ్లపై మామిడికాయల పారిపోసి కార్లు ట్రాక్టర్లతో తొక్కించడం వైసిపి రైతు వ్యతిరేక చర్యలు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బల్లుపై ఉన్న జీఎస్టీని తీసివేయాలని జూసీలపై ఉన్న జీఎస్టీని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి చంద్రబాబు లేఖ రాసి రైతులకు అండగా నిలబడ్డారని నరసింహ యాదవ్ గుర్తు చేశారు.

# వచ్చే నెల 15 నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితం..



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో వచ్చే నెల 15 నుండి రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణమని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. శనివారం 29వ డివిజన్ పరిధిలోని కుమ్మరి తోపులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సుగుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్లస్టర్ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో స్థానికం మహిళలు సుగుణమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతాయని తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చెందుతుందని, తిరుపతి నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. అనంతరం ఇంటింటికి ఏడాది పాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర్ అధ్యక్షులు వట్టికుంట చినబాబు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర,టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్లు ఆర్ మునిరామయ్య, రామ్మూర్తి రాయల్, టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులు విశ్వనాథం, వార్డు అధ్యక్షురాలు కల్పన జయంతి జుబేదా రాజా రమేష్ నరేష్ బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మలాల దినోత్సవం

# బాలికల విద్యతోనే సమానత్వం అభివృద్ధి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** బాలికల జీవితాన్ని మార్చే శక్తి విద్యకు ఉంది: ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం దొడ్డ మిట్ట గిరిజన కాలనీలో మలాలా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మలాలా పేరు ఒక స్ఫూర్తి ఒక ఉద్దేశం ఒక దీక్ష మలాల పాకిస్తాన్లో ఎంతో వెనుకబడిన ప్రాంతంలో పుట్టినప్పటికీ చిన్న వయసులో బాలికల చదువు కోసం ఆమె తీసుకున్న చొరవ ఆమె చేసిన పోరాటం సాహసం మనకు ఆదర్శంగా నిలిచింది బాలికల కు విద్య అవసరం లేదని పాఠశాలల్లో చదవరాదని తాలిబండ్లు దాడి చేస్తున్న 11 ఏళ్ల బాలిక బాలికలకు చదువు అవసరం అని ఎలుగెత్తి చాటింది దేశ ప్రజల మద్దతు చాయి మలాలపై తాలిబాన్ తుపాకీతో కాల్చారు గాయపడి కొద్ది నెలపాటు శస్త్ర చికిత్సలు అనంతరం కోరుకున్న మలాల తిరిగి బాలికల హక్కుల కోసం యుద్ధాలకు వ్యతిరేకంగా మతోన్మాద వ్యతిరేకంగా కృషి చేశారు నోబెల్ ప్రపంచ శాంతి బహుమతి పొందారు ఐక్యరాజ్యసమితిలో బాలికల హక్కుల కోసం పోరాడిన మలాల పుట్టినరోజు జూలై 12 మలాల దినోత్సవం గా ప్రకటించారు అటువంటి మలాల ధీరత్వాన్ని మానవతా విలువలను ధైర్య సాహసాలు మనం కొనసాగించాలని బాలికలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాలల సంఘం ప్రతినిధులు కుసుమ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 డ్రోన్ కెమెరాతో నైట్ బీట్..!

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** తిరుపతిజిల్లా ఎస్పీ ఆదేశాలతో అర్ధరాత్రి సమయంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో తొండవాడ, బీడీ కాలనీ, జడ్పీ హై స్కూల్ ప్రాంతంలో డ్రోన్ టీం అధునాతనమైన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో నైట్ బీట్ నిర్వహించడం జరిగినది.అధునాతనమైన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరా తొండవాడ బైపాస్ సమీపంలోని చెట్లు పోదలవైపు పరిశీలించగా, చెట్టు పోదలు మధ్య కటికి చీకట్లో ఆటో ఉన్నట్లు అందులో నలుగురు వ్యక్తులు ఉన్న దృశ్యాలను చిత్రికరించింది. వేంటనే స్పందిన డ్రోన్ టీం సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు వారు అర్ధరాత్రి సమయంలో ఇక్కడ ఎవరు ఉన్నారు...? ఎం జరుగుతుంది అని నలువైపులా ముట్టడించం జరిగినది. అయితే ఆటోలో నలుగురు వ్యక్తులు ఫుల్ గా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. పదేపదే




తిరుపతి జిల్లా పోలీసు వారు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రిఎనిమిది గంటలు సమయం దాటిన తరువాత మీ బిడ్డలు ఎక్కడ ఉన్నరో, అరా తీసుకొవాలని తెలియజేయడమైనది.మీ బిడ్డలు ఇంటికి వచ్చే వరకు, పదేపదే ఇంటికి వచ్చే వరకు ఫోన్స్ చేస్తునే ఉండండి. మీ బిడ్డలు ఫోన్స్ లిఫ్ట్ చేయని పక్షంలో వారి స్నేహితులకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అప్పుడే మీబిడ్డలు ఇంటికివస్తారని తెలియచేస్తున్నాము. ఈ నలుగురు యువకులను పోలీసు వారు గమనించ కూడా ఉండినట్లయితే మద్యం మత్తులో వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే, ఆ తల్లిదండ్రులు గర్భసోకం ఎవరు తీర్చలేనిదని గుర్తుపెట్టుకొవాలి. ఏదైనా యాక్సిడెంట్ జరిగితే మీతో పాటు, అన్యం పుణ్యం తెలియని వాహన చోదకుల కుటుంబ సభ్యులు కూడా మీవల్లన రోడ్డున పడాల్సివస్తుందని మర్చపోవద్దు.తిరుపతి జిల్లా వ్యాప్తంగా అర్ధరాత్రి సమయంలో డ్రోన్ కెమెరాలతో నిరంతరము బిట్స్ నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరిని గమనిస్తూనే ఉంటాయనే సంగతి మర్చిపోవద్దని, మరోసారి గుర్తు చేస్తున్నాము.తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తిరుపతి జిల్లా ప్రజలకు పోలీసు వారుతెలిపారు.



## సీతారాంపేటలో సుపరిపాలన కార్యక్రమం

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో శనివారం ఏర్పేడు మండలం సీతారాంపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి , పేరం ధనంజయులునాయుడు, పున్నారావు మోహన్ నాయుడు, రాచేతి సుబ్రహ్మణ్యం, శివాజిరెడ్డి ,మహేష్ రెడ్డి, గోపాలరెడ్డి, కృష్ణవేణి, గౌరీ ఎంపీటీసీ మునిరెడ్డి, మధుయూనిట్ వెంకటయ్య, సుబ్రహ్మణ్యం యూనిట్. రావణయ్య, శీను, నర్సింహులు, సి నాగరాజ, జి నాగరాజ్ , నాదమునిరెడ్డి, నరసింహులు, సి రవి, మణి, దొరస్వామి, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, సీతారాంపేట టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈసీ సమావేశం తర్వాత లిస్టు విడుదల..
## అయోమయ స్థితిలో అధ్యాపకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో అకడమిక్ కన్సల్టెంట్లకు ఫెర్ఫార్మెన్స్ రివ్యూ పేరుతో గత వారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే సెలెక్టెడ్ లిస్టు విడుదల ఇంకా విడుదల కాలేదు. వచ్చే వారంలో ఈసీ సమావేశం నిర్వహించి ఆమోదముద్రతో అకాడమిక్ కన్సల్టెంట్లు లిస్టు విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో తాత్కాలిక అధ్యాపకులు అర్హుల జాబితా ఎప్పుడు విడుదలయ్యేనా... అందులో తమ పేరు ఉంటుందో లేదో అనే టెన్షన్తో ఉన్నామని అధ్యాపకులు మధ్య వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇంజనీరింగ్ విభాగంలోనూ సైన్స్ విభాగాలలో పనిచేసే అధ్యాపకులకు డోకా ఉండదని, కేవలం సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులు, ఆర్ట్స్ గ్రూప్లలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందనే ఆవేదన చెందుతున్నారు. మరి ఏం జరుగుతుందో అన్న విషయం వచ్చే వరం. ఈసీ సమావేశం తర్వాత అధ్యాపకుల జాతకాలు బయటపడనున్నాయి.

## శ్రీకాళహస్తి చిలక మహాలక్ష్మి దేవస్థానంనకు గ్రానైట్ విరాళం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ చిలక మహాలక్ష్మి గుడి నిర్మాణం కొరకు క్వాలిటీ గెలాక్సీ గ్రానైట్ 2,000 చదరపు అడుగులు గ్రానైట్ మడిబాక గ్రామస్తులు కీర్తిశేషులు ఆలం సుబ్రహ్మణ్యం నాయుడు. ఆలం శాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు. కోడలు ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ ఒంగోలు జిల్లా ఎస్పీ వారి సతీమణి రూప నాయుడు శనివారం గ్రానైట్ ని సిలక మహాలక్ష్మి దేవస్థానంనకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్మాణ కమిటీ జి.యల్ నాయుడు. జి. భారతీదేవి వారికి వారి కుటుంబ సభ్యులకి అమ్మవారు ఆశీస్సులు ఆయురారోగ్యభాగ్యములు ప్రసాదించాలని కోరారు.

## ముక్కంటి సేవలో ఎస్ వి గ్రూప్ ఇనిస్ట్యూషన్స్
# బెంగళూరు స్వాతి కుటుంబ సభ్యులు




**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్న్యూస్:** ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీకాళహస్తి శ్రీ వాయులింగేశ్వర స్వామి వారిని ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ కర్ణాటక కే.స్వాతి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుకేతు శాంతి పూజలు, విశేష సేవలతో కూడిన ప్రత్యేక దర్శన ఏర్పాట్లను సమన్వయం చదర్శన ఏర్పాట్లను స్వామి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు శేష వస్త్రములతో ఘన సత్కారం, తీర్థ ప్రసాదాల అందజేశారు కార్యక్రమాలను సమర్థవంతంగా నడిపించారు. ఈ సందర్భంగా కే స్వాతి మాట్లాడుతూ ఇంత భక్తి శ్రద్ధలతో, మనస్ఫూర్తిగా మాకు సహకరించి ఈ పవిత్ర సేవల్ని అందించిన బెంగళూరులో ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ సేవా మనోభావం తో పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకోవటం గడ అవకాశం కల్పిస్తున్నాం ప్రశంసనీయం అని తెలిపారు.. కే రాము కత్తి రవి సాయి స్వాగతం పలికారు.

## గోమాతకు పునర్జన్మ ను ప్రసాదించిన వైద్యుడు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అతని శ్రమ స్లాగనీయం. వైద్య స్ఫూర్తితో తన సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ గోమాత ప్రాణాలను కాపాడి. ఆ కుటుంబానికి ఆసరాగా ఉన్న గోమాత ప్రాణాలను కాపాడాడు. ఓ యుద్ధ యోధుడు లాగా పోరాడి గోమాత ప్రాణాలను దక్కించి రైతు కళ్ళలో ఆనందాన్ని నింపాడు చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని వెదురుకుప్పం మండలం. మాంబేడు గ్రామానికి చెందిన కామసాని కనుగొండారెడ్డి కి పాడి పరిశ్రమ ఉంది. ఈ నేపథ్యంలో శనివారం ఓ ఆవు కాన్పు కు వచ్చింది. ఉదయం 5 గంటల నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఓ గంట సమయం తర్వాత ఆ రైతుకు అనుమానం వచ్చి పచ్చికాపల్లం పశు వైద్యశాలలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బుద్ధరాజు మధుకి ఫోన్ లో సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన ఆయన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున ఆవుకు చికిత్స అందించాడు. రైతులు ఆవు యజమాని డాక్టర్ మధును కొనియాడారు.



## కాంగ్రెస్ పార్టీ తడ మండల అధ్యక్షుడు
# ఆంబాకం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తడ మేజర్ న్యూస్:** తడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునందు ఆంబాకం బాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, తడ, సూళ్లూరుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు, కార్యక్రమంలో కేక్ కట్ చేసి పలువురు భాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా తడ మండల ప్రెసిడెంట్ ఆంబాకం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ప్రెసిడెంట్ డి సి సి బాలగూరవం బాబు ఆధ్వర్యంలో తామంతా కాంగ్రెస్ పార్టీకి అనునిత్యం, నిరంతరం పనిచేసి ఈసారి రాష్ట్రంలో, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటుపడతామని అన్నారు, మరియు విచ్చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, వైస్ డీసీసీ ప్రెసిడెంట్ తుమ్మ దేవదానం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ యన్, మురళి,జిల్లా ఒబిసి ప్రెసిడెంట్, భాస్కర్ యాదవ్, జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ తుమ్మ ప్రేమాకుమార్, జిల్లా యస్, సి సెల్ అధ్యక్షుడు, తడబాబు, జిల్లా ఒబిసి వైస్ ప్రెసిడెంట్ నిత్యానంద్, మండల కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి
## ఘనంగా నారాయణ విజయోత్సవ్ సభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఐఐటి, నీట్ వంటి పరీక్షలలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని, కుటుంబ ర్యాంకులు సాధించేందుకు శిక్షణను ఇచ్చిన కళాశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. ఐఐటి, ఎన్ఈఈటి పరీక్షల్లో ఓపెన్ క్యాటగిరిలో జాతీయస్థాయి 51వ ర్యాంకుతో పాటు మొదటి వెయ్యి లోపు 6 అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా శనివారం నారాయణ విద్యాసంస్థల విజయోత్సవ మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి ప్రసంగించారు. నారాయణ విద్యాసంస్థల అధ్యక్షులు కే పునీత్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లా కేంద్రాలలో నారాయణ విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమంది విద్యార్థులుకు ఉత్తమ విద్యను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన ఘనత నారాయణఖే




దక్కుతుందని తెలిపారు. విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ ఆకాంక్ష అన్నారు. అకాడమిక్ హెడ్ డాక్టర్.ప్రమీల మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో జేఈఈ అడ్వాన్స్ లో మొదటి వంద ర్యాంకులలో 30 ర్యాంకులు ఓపెన్ కేటగిరీలో సాధించారని, నీట్ లో తెలుగు రాష్ట్రాలలోనే కాక దక్షిణ భారత దేశంలో తమ విద్యార్థి 18వ ర్యాంకుతో టాపర్గా నిలిచారని తెలిపారు. డిజిఎం కొండలరావు మాట్లాడుతూ జిల్లాలో తమ విద్యార్థులు 100 కు పైగా ఐఐటి, ఎన్ఐటిలో 50కి పైగా ఎంబిబిఎస్ సీట్లు సాధించడం గర్వకారణమని తెలిపారు. సీట్లు సాధించిన ఉత్తమ విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్లు ప్రిన్సిపల్స్ జ్ఞాపికలతో సత్కరించారు.

# సుపరిపాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**- పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణాధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం 19 వవార్డు రాజీవ్ నగర్ లో ఇండ్లకు వెళ్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ సంక్షేమం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మరియు మత్యకారులకు 20,000 ,గుంతల లేని రోడ్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, రైతుకు 9 గంటల ఉచిత విద్యుత్తు, చేనేతల పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇవ్వడం, అర్హత కలిగిన పింఛను దారులకు నెల నెల 4000 రూపాయలు ఇవ్వడం దివ్యాంగులకు 6000 రూపాయలు పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాబోవు రోజులలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పోలవరం పూర్తి చేయడం జరిగింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేయడం, నదుల అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించబోతున్నాము వివరాలు తెలియపరచి అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధించిన అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ క్లస్టర్ గాలిపాకుల గోపీనాథ్ బూత్ ఇంచార్జ్ సురేష్. తులసమ్మ ,అమరావతి, ద్రాక్షాయని, పద్మ ,వాసు నాయుడు అరుణ్, కృష్ణ, శివయ్య, చెంచయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 27 మంది ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక




**కుప్పం,మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్, పీఈఎస్ మెడికల్ కాలేజీ చే ఉచిత కంటి చికిత్స దయాబెటిక్ శిబిరం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు వంద మందికి పైగా ఇందులో పాల్గొన్నారు. 27 మంది కి ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసారు.అదే విధంగా శనివారం వైద్య శిబిరానికి వచ్చిన వారికీ ఇండియన్ గ్యాస్ డీలర్ అజిత్ వారి కుటుంబ సభ్యులు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ , కార్యదర్శి సెంథిల్ కుమార్ , కోశాధికారి చరణ్ , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ , డైరెక్టర్స్ సెల్వం , డా కృష్ణమూర్తి , ఆజాద్, లియో ఫ్యూచర్ కుప్పం ఇంజినీరింగ్ కాలేజ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ గంగాధర్ పి ఈ ఎస్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లు పెంచండి

**మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే ఆరణి వినతి**



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తిరుపతిలో నూతనంగా పది విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినతి పత్రం ఇచ్చారు. జనభా పెరుగుదలతో విద్యుత్ వినియోగం పెరిగిందని భవిష్యత్ అవసరాల దృష్ట్యా విద్యుత్ సరఫరా మెరుగుదలకు 33 / 11 కేవి సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో ఎమ్మెల్యే కోరారు. మహిళా యూనివర్సిటీ, ఆర్టీ రోడ్డు, కొరమేనుగుంట, తుడా టవర్స్ వద్ద తక్షణం సబ్ స్టేషన్లు ఏర్పాటుకు మంత్రి అంగీకరించారు. అలాగే బైరాగిపట్టెడ,జీవకోన, రామచంద్రపుష్కరిణి, శెట్టిపల్లి, కపిలతీర్థం, అర్బన్ తహశిల్దార్ కార్యాలయ సమీపంలో కూడా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే వీటి నిర్మాణానికి ఏపిఈఆర్సీ అనుమతి ఇస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు మంత్రి స్పష్టం చేశారు.

# గురుకుల పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో 32వ వార్డులో సూపర్ పాలన ముందడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. సుపరిపాలన తొలి అడుగు డి2డి కార్యక్రమానికి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేశారు. శ్రీకాళహస్తి పట్టణం 32 వవార్డులో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థులుకీ నీటి సమస్య ఉండడం వల్ల తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి గురుకుల పాఠశాలలో వారికి మున్సిపల్ కొళాయిని వేయవలసిందిగా ఆదేశించారు, స్పందించిన మున్సిపల్ సిబ్బంది తక్షణమే మున్సిపాలిటీ కొళాయి వేయడం జరిగింది. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలూరు శ్రీనివాసులు రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ పాబుద్దీన్, ఫిటర్ ముని కుమార్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేషపూజలు చేశారు.స్వామి వారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# చిక్కమంగళూరు-తిరుపతి రైలుకు కుప్పంలో పూజలు



**కుప్పం,మేజర్ న్యూస్:** చిక్కమంగళూరు నుండి కుప్పం మీదుగా తిరుపతికి వెళ్ళు నూతనంగా ప్రవేశ పెట్టిన చిక్కమంగళూరు- తిరుపతి ఎక్స్ప్రెస్ శుక్రవారం రాత్రి 10 గంటలకు కుప్పంలో ఆగిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నేతలు, సాయి మాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన రైలుకు ఘనంగా పూజలు రైలు పైలెట్ మరియు లోకో పైలట్లను ఘనంగా సన్మానించారు.ఈ రైలు ప్రతి గురువారం తిరుపతిలో రాత్రి 9 గంటలకు బయలుదేరి కుప్పంకు శుక్రవారం తెల్లవారి జామున 1.10 నిమిషాలకు చేరుకొని , ఉదయం 3.05 నిమిషాలకు బెంగళూరు చేరుకొని ఉదయం 10:30 గంటలకు చిక్కమంగళూరు కు చేరనున్నట్లు తెలిపారు.అదేవిధంగా చిక్కమంగళూరులో అదే రోజు అనగా శుక్రవారం సాయంకాలం 5.30 నిమిషాలకు బయలుదేరి శనివారం వేకువ జామున 12:30 గం కు చేరుకొని కుప్పంకు 1.55 నిమిషాలకు చేరుకొని తిరుపతికి ఉదయం 7. 40 నిమిషాలకు చేరుతుందనీ వారు తెలిపారు.ఈ రైలు వారాంతరపు మరియు శాశ్వత ప్రాతిపదికన నడుస్తుందని ఈ రైలు వల్ల కుప్పం ప్రాంత ప్రజలకు కర్ణాటక ప్రాంతంలోని చిక్క మంగళూరు సమీప ప్రాంతాలైన ధర్మస్థల మరియు ఇతర పుణ్యక్షేత్రాలను సందర్శించుటకు వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా తిరుపతికి ఉదయం 7 గంటలకు చేరుకొని సౌలభ్యం ఉంది.అదేవిధంగా ఈ రైలు కుప్పం ఆగుటకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవకి, రాష్ట్ర రైల్వే మంత్రి సోమన్నకి, చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావుకి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శ్రీకాంత్ కి, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలు ప్రతాప్, సత్యేంద్ర శేఖర్, డా.వెంకటేష్ తులసి నాథ్, నరేష్ , జాకీర్, శ్యామసుందర్, చాంద్, మంజు, చంద్ర, నాగరాజ్, మంజునాథ, మురళి గుప్త, మరియు సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ పోలీసు క్రీడల్లో పతకాలు సాధించిన వీజీవోలకు టీటీడీ చైర్మన్ అభినందనలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఇటీవల అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీసు క్రీడల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించిన టీటీడీ వీజీవోలు సురేంద్ర, రామ్ కుమార్‌లు శనివారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ పతకాలను చూపారు.టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా విజయం సాధించిన ఇరువురు భద్రతాధికారులను టీటీడీ చైర్మన్ అభినందించారు.